



పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా సంఘాల నాయకులు

జిల్లా ప్రగతికి కృషి చేద్దాం

- 75వ గణతంత్ర వేడుకల్లో ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్/రాయచోటి

అమరవీరుల ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి ప్రజా సేవకు, దేశ, రాష్ట్ర, జిల్లా ప్రగతికి మన వంతు బాధ్యతగా కృషి చేద్దామని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాగా ఆవిర్భవించిన తరువాత రెండవ సారి భారత గణ తంత్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎస్‌పి బి.కృష్ణరావుతో కలిసి మైదానంలో పరేడు, మార్చ్‌ఫాస్ట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమాగ్రాభివృద్ధికి చేయిచేయి కలిపి ముందుకు పోదామన్నారు. అభివృద్ధి పథంలో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెడదామని పిలుపు నిచ్చారు. జిల్లా ప్రగతిని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనగుణంగా జిల్లా సర్వతో ముఖ భివృద్ధికి యంత్రాంగం ప్రజా ప్రతినిధులు సమన్వాయంతో కృషి చేస్తు ఉన్నారని దేశంలోనే ఆదర్శ వంతంగా అన్ని వర్గాల ప్రజలకు పరద ర్శకంగా సంక్షేమ పథకాలను, వాటి ఫలాలను ప్రభుత్వం అందిస్తుందని జిల్లాలో రూ.కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి అర్హులకు సంక్షేమ ఫలాలను అందించామని అన్నారు. జాతీయ తీవర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో పెట్టుబడి సహాయంగా 2.6 లక్షల మంది రైతు ఖాతాలకు రూ.154 కోట్ల, పిఎం కిసాన్ పథకంలో 2.04 లక్షల మంది రైతు ఖాతాలకు రూ.81 కోట్లను జమ చేయడమైందని తెలిపారు. పేద పిల్లకు చదువు భారం కాకుండా వారు చదువుకోవడానికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తూ ముఖ్యమంత్రి విద్య రంగం మీద దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. జిల్లాలో 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.1421 కోట్ల అంచనా వ్యయంతో 525 జగనన్న కాలనీ లేవుట్ లలో అన్ని రకాల మౌలిక వసతులతో 78,935 గృహ నిర్మాణాలను చేపట్టారన్నారు. చేపట్టడం జరిగిందని జిల్లా సాధారణ వర్షపాతం 743.8 మి.మీలు కాగా ఇప్పటి వరకు 476.5 మిమీల వర్ష పాతం నమోదు అయిందని అన్నారు. జిల్లాలో ఉద్యాన శాఖలో వివిధ అభివృద్ధి పథకాల కింద ఈ ఏడాది 13 కోట్ల రూపాయల మేర ఆర్థిక ప్రణాళికతో ఉద్యాన రైతులకు చేయూత ఇవ్వడానికి వివిధ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..: కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు సైన్యంలో చేరిన మహిళలు ప్రాణాలకు తెగించి శత్రువులతో పోరాడుతూ చూపించిన నారీశక్తి ధైర్యసాహసాల ప్రదర్శన, అదే పాఠ శాలకు చెందిన విద్యార్థులు 'మిలే సుర్ మేరా తుమారా'గీతానికి చేసిన నృత్య ప్రదర్శన, సంబేపల్లి కెజిబి పాఠశాల వారు 'జయహో.. జయహో..' అంటూ చేసిన బృంద ప్రదర్శన ఆకట్టుకున్నాయి. రాయ చోటికి చెందిన గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు చేసిన ప్రదర్శన దేశభక్తిని ప్రేరేపించి అందరిని ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల ఉత్తమ ప్రదర్శనలో భాగంగా సంబేపల్లి కేజిబివి పాఠశాలకు ప్రథమ బహుమతి, రాయచోటికి చెందిన గిరిజన సంక్షేమ పాఠశాలకు ద్వితీయ బహుమతి, కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాలకు తృతీయ, చతుర్ధి (4వ) బహుమతి అందజేశారు. ఈ వేడుకలలో భాగంగా రాష్ట్ర డిజిపి నుంచి పోలీస్ శాఖకు సంబంధించి పోలీస్ అధికారులు పి.యతిరాజులమణి, ఎస్.లక్ష్మీనారాయణ, పి.భాస్కర్, పి.శంకర్, ఇ.నాగేంద్ర మోడల్స్ అందుకున్నారు. ప్రభుత్వ శకటాల ప్రదర్శనలో భాగంగా జిల్లా నీటి యాజమాన్యసంస్థ, రాయచోటి మున్సిపాలిటీ, వ్యవసాయ, ఉద్యాన శాఖలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, గృహ నిర్మాణ శాఖకు కన్సోలేషన్ బహుమతి లభించింది. వీరగాథకు సంబంధించి అత్యుత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు, బహుమతులు కలెక్టర్ బహూకరించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్‌పి, డిఆర్ఒ, ఆర్‌డిఒలు, సందర్శించారు



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రభుత్వ శాఖల వివరాలు..: జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా ఉద్యాన శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మెప్మా, జిల్లా గృహ నిర్మాణ శాఖ,జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా చేనేత శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ - మోడల్ పోలింగ్ స్టేషన్, అనంతరం జాతీయ గీతాలాపనతో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లలో ఎలక్షన్ సెల్ స్టాల్‌కు ప్రథమ బహుమతి, మహిళా శిశు సంక్షేమం కోసం స్టాల్‌కు ద్వితీయ, ఉద్యానవన శాఖ స్టాల్‌కు తృతీయ బహుమతి క్రింద మెమెంటోలు ప్రదానం చేశారు.



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్‌పి



పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



వేదికపై ప్రజాప్రతినిధులు, అధికారులు



విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

అన్నమయ్య జిల్లా అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులు, అనధికారులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రశంసా పత్రాలు అందజేశారు.



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఆర్ఒ సత్యనారాయణ



రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి



డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య



డిపిఒ ధనలక్ష్మి



వ్యవసాయ జెడి చంద్రా నాయక్



డ్వామా పీడీ మద్దిలేటి



హౌసింగ్ పీడీ శివయ్య



ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్



ఆర్అండ్‌బి ఎస్ఇ సహదేవరెడ్డి



పిఆర్ ఎస్ఇ దయాకర్‌రెడ్డి



జిల్లా ఖజానా అధికారి మహబూబ్



డిఐపిఆర్ఒ భరత్‌కుమార్‌రెడ్డి



పట్టు పరిశ్రమ డిడి రాజశేఖర్‌రెడ్డి



మున్సిపల్ కమిషనర్ గంగప్రసాద్



మార్కెటింగ్ ఎడి త్యాగరాజ్



ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమూర్తి



డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ



డిపిఆర్ఒ పురుషోత్తం



విద్యుత్ ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి



ఉద్యాన అధికారి రవిచంద్రబాబు



సర్వే అధికారి జయరాజ్



పశు సంవర్ధక ఎడి గుణశేఖర్



నిమ్మనపల్లె ఎంపిడిఒ శేషగిరిరావు



బి.కొత్తకోట ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి



పరిశ్రమల ఎడి రఘురామ్



చేనేత అధికారి శ్రీనివాసరెడ్డి

ప్రజలను మోసగిస్తున్న బిజెపి ప్రభుత్వం

- కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు, కార్మికులకు, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోస గిస్తోందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, పి.ఎల్. నరసింహులు పేర్కొన్నారు. జాతీయ కార్మిక,రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాయచోటి పట్టణంలో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో సాయి హాల్ నుంచి బంగ్లా సర్కిల్, చెక్ పోస్ట్, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ, పారిశ్రామిక రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని చెప్పారు. అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిపైన కేసులు, వేధింపులకు ఒడిగడు తోందన్నారు. ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని వాపోయారు. సిఐటియు, ఎఐటియుసి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శులు సాంబశివ, రామాంజులు, వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ మోడీ పాలనలో అదానీ, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 1లక్షా 50వేల మంది బలవన్మరణానికి పాల్పడ్డారని, బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 26 శాతం ఆత్మహత్యలు పెరిగి పోయాయయని చెప్పారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీ, రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఎఐటియుసి జిల్లా కోశాధికారి సలీం బాష, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ రెడ్డి, రామచంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.మణి, కెవిపి ఎస్ జిల్లా కన్వీనర్ పెంచలయ్య,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు హుస్సేన్, హమాలీ సంఘం నాయకులు మాధవయ్య, మున్సిపల్ నాయకులు వెంకటరమణ, ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్, తులసీనాథ్ ,డివైఎఫ్ఐ నాయకులు భరత్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధే అజెండాగా ముందుకెళతాం : ఎంపీ

ప్రజాశక్తి-మదనపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

మదనపల్లికే తలమాణికంగా మెడికల్ కళాశాల, బిటి కళాశాల యూనివర్సిటీ, కేంద్ర విశ్వవిద్యాలయాలు అని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. స్థానిక మిషన్ కాంపౌండ్‌లో శుక్రవారం వైసిపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గాన్ని రూ.వందల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఇంకా మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధే అజెండాగా ముందుకు పోతామన్నారు. నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు నాయకుల సమన్వయ సమావేశం జరిగడం వల్ల అందరూ కలసి కట్టుగా రాబోయే ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా క ృషి చేయాలన్నారు. మదనపల్లికి మెడికల్ కళాశాల, బిటి కళాశాలను యూనివర్సిటీ చేయడం, కేంద్ర విశ్వవిద్యా లయాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి గ్రామానికి రోడ్లను కూడా వేయించామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహమ్మద్‌ను ఎంపిక చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డికి సర్వేలు అన్నికూడా ఆయనకే మొదటి స్థానంలో వచ్చినా సిఎం మదనపల్లిని మరోసారి మైనా ర్టీలకు కేటాయించాల్సి వచ్చిందని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎపిఎండిసి చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, వైస్‌చైర్మన్‌లు జింకా వెంకటాచలపతి, నూర్ ఆజం, జడ్‌పిటిసి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.గంగ ప్రసాద్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు బదిలీ అయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 92 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం మార్పు చేశారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ సెక్రటరీ పి.శ్రీనివాసరావు రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అవుతున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 28వ తేదీన నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి భవన్‌లో జరిగే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభలకు విద్యుత్తు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ ఉద్యోగులు, కార్మికులతో కలిసి ఆయన రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, వాచ్‌మెన్లుగా పనిచేస్తూ షిఫ్ట్ ఆపరేటర్లుగా చేరిన, నూతన ఆపరేటర్లకు పాత ఆపరేటర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, తెలంగాణ తరహాలో డైరెక్ట్ పేమెంట్ చెల్లించాలని, 2022 పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం బేసిక్ వేతనంగా చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, ఎరికల్‌రెడ్డి, సుధాకర్, బాలాజీ, మణి పాల్గొన్నారు.

వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ అస్తవ్యస్తం చేసిన పార్టీ వైసిపి అని, అవినీతి చేసిన వారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాయచోటిలో అభివృద్ధి లేదు కానీ అవినీతి ఎక్కడ చూసినా కనపడుతోందని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చేసి ఈరోజు సంతోషంగా దిగిపోతానంటే ఇది దేనికి సంకేతమో ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. రాష్ట్రాన్ని మొత్తం దోచుకొని ఇప్పుడు సంతోషంగా దిగిపోతామంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చూస్తూ ఊరుకోదని ఎవరైతే అవినీతికి పాల్పడ్డారో వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు. రూ.పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని రోజురోజుకూ అప్పు పుట్టకుంటే జీతాలు ఇచ్చే పరిస్థితి లేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. అసలు విద్యారంగంలో సమూలం మార్పులు తీసుకొస్తా అని చెప్పుతున్నటువంటి ఈ చేతగాని ముఖ్యమంత్రి గోడలకు రంగులు వేయడం తప్ప విద్య వ్యవస్థను సర్వనాశనం చేశారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అటువంటి ఏ ఒక్క సంక్షేమ పథకము ఇప్పుడు ఎక్కడా కనపడటం లేదని ఆయన అన్నారు. అందుకే రేపటి దినం పీలేరు జరగబోతున్న 'రా కదలిరా' అనే సభకు భారీ ఎత్తున జనంతో హాజరవుతున్నామని అన్నారు. రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా ముస్లిం మైనారిటీల పైన పెద్ద ఎత్తున దాడులు జరిగాయని అయినప్పటికీ చేతకాని ముఖ్యమంత్రి చూస్తూ ఉండిపోయారని ఎన్నికల దగ్గర అవుతున్న వేళ మోసపూరితమైనటువంటి హామీలకు మరోసారి తెరలేపొచ్చని రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనారిటీ సోదరులందరూ కూడా తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో రాయచోటి నియోజ కవర్గం పరిశీలకులు శివారెడ్డి, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మాజీ జడ్‌పిటిసి మల్లు నర్సారెడ్డి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

3న బిఎస్‌పి రాజ్యాధికార సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లి

ఫిబ్రవరి మూడో తేదీన బిఎస్‌పి మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సదస్సుకు సంబంధించిన ప్రచారరథంను బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గాంధీపురం అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. ఈ సందరక్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహుజన ప్రచార రథం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తుందని తెలిఎపారు. బహుజన రాజ్యాధికార సదస్సు రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు అందరూ కష్టపడి పనిచేసి సమావేశాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. మదనపల్లి బహుజనులకు, ప్రజానీకానికి బహుజన రాజ్యాధికార సదస్సుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిఎస్‌పి మదనపల్లి నాయకులు పాల్గొన్నారు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగణమన గీతం పాడి వందేమాతర గేయం పల్లవించారు. మహనీయులను మరో సారి గుర్తుచేసుకున్నారు. వారు చూపిన బాటలో నడుస్తామని ప్రతినబూనారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా, స్వచ్ఛంద సంస్థలతో త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఆ ప్రాంతంలో సాంస్కృతిక సందడి నెలకొంది. విద్యార్థులు దేశ భక్తి గీతాలను నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. పలు రకాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

రైల్వేకోడూరు : గణతంత్ర వేడుకలను ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ మోహన్,ఎంపిడిఒ జాషువా, ఎంఇఒ రామయ్య, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అస్సర్, తహశీల్దార్ రామ్మోహన్, ఎంపిడిఒ జాషువా, ఎంఇఒ రామయ్య, ఎపిఎం రవి, పట్టణ కన్వీనర్ రమేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** దేశ సమగ్రతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగేశ్వర రావు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ వెంకటరమణ, ఎన్‌టిఆర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి, ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజాబేగం, ఇరిగేషన్ కార్యాలయంలో జెఇ రామచంద్ర, స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ ఎస్.ఎన్.కుమార్, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో దేశభక్తిని చాటేలా మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి వందేమాతరం, దేశ భక్తిగీతాలు, జనగణమన గీతంను ఆలపించారు. **బి.కొత్తకోట:** నగర పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలో కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రఫీఅహ్మద్,ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శంకరయ్య, ఎంపిపి లక్ష్మీ నరసమ్మ, ఎంఇఒ రెడ్డిశేఖర్, భువనేశ్వర్ ఆచారి, ఎంపిటిసి రామ సుబ్బారెడ్డి, గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. టి.సదుం హైస్కూల్‌లో తిమ్మిరెడ్డి పల్లి స్కూల్‌లో పిల్లలకు పలకలు, అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రామక్రిష్ణ, రామనాథం చైర్మన్ మంజునాథ్, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు భాస్కర్,చిన్ని పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి చౌక్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఎగురవేశారు. **కెవిపల్లి :** పీలేరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, పోలీస్‌సే ్షన్‌లో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి కె. రవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, పోలీస్ స్టేషన్‌లో సిఐ మోహన్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ధనుంజయులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మురళి మోహన్ రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఇఇ మునిచంద్ర, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వక్తలు గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను చాటారు. శ్రీభువన విద్యాలయం విద్యార్థులు భారత సైనికులు, జాతీయ నాయకులు, భరతమాత ఆహార్యంలో కార్యక్రమంలో పాల్గొని చూపురులను ఆకట్టుకున్నారు. **నిమ్మనపల్లి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు వారి కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిఆర్. మంజుల, ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ రమేష్ బాబు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒలు పద్మావతి, నారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ప్రత్యూష, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలోఎంఈఓ నారాయణ, ఎపిఎం రజిని కుమారి, డిటిలు తపస్విని, సిరాజుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని కొత్త మండపేట ఆర్ఆర్ సెంటర్‌లో జడ్‌పి హైస్కూల్లో ఎంపిపి, గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి నోసిన హరిబాబు, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, నరసింహరాజు, శ్రీకాంత్, వాల్మీకి శ్రీనివాసులు, శివమణి, పుల్లయ్య పాల్గొన్నారు. **వీరబల్లి :** మండల పరిధిలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, కళాశాలలో, పాఠశాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లీశ్వరి, విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి:** మండలంలోని పతేగడ పంచాయతీ కొండకాడపల్లి సమీపంలో ఉన్న సిఐఎటి- 3 కమాండర్ రాజేష్ కుమార్, నీరజ్ కుమార్ పాండే ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జవాన్లతో సైనిక వందనం స్వీకరించారు. బిఎస్ఎఫ్ ఐటిబిపి సైనిక్ స్కూల్ జెఎన్‌టియు కళాశాల, ఎంపిడిఒ, తహశీల్దార్‌కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఆవిష్కరించారు. ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి 2500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు కలికిరిలో భారీర్యాలీ నిర్వహించారు. **నందలూరు:** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి కె.లత, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ అబ్దుల్ జహీర్, రైల్వే పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్ల సంఘం కార్యదర్శి అవసాని రామచంద్రయ్య, రైల్వే రిటైర్డ్ ఎఒ సాంబ శివలు జెండా వందనం నిర్వహించారు. **కలకడ :** మండ లంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిం చారు. మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో సింగిల్ విండో కార్యాలయంలో, కలకడ సచివాలయం, బాలయ్య గారిపల్లి సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసి 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని దాదాపు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కాలం పట్టిందని అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మాజీ సింగిల్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఇనాయతుల్ల, ఇఒపిఆర్‌డి లతీఎఫ్ ఖాన్, ఏను గొండపాలెం వైస్ ఎంపిపి ఈశ్వర్ నాయుడు, కలకడ ఎంపిటిసి ముబారక్ భాషా, వైసిపి నాయ కులు సావత్ అలి ఖాన్,మాజీ సర్పంచ్ జిలాని, సెక్రటరీ దేవేంద్ర ,బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు ఆర్ వెంకట రమణ, అంజన్ కుమార్ పాల్గొన్నారు. **చిన్నమండెం :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దేవనాద్ రెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు. ఎంపిడిఒ దివ్య, సచివాలయ సిబ్బందికి ప్రశంస పత్రాలను అందించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలోనూ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ప్రభుత్వ ఆస్పత్రిలో గణతంత్ర దినోత్సవాన్ని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్, సూపరింటెండెంట్ ధరణి కుమార్, కమిటీ సభ్యులు మహమ్మద్‌రఫీక్, ఆస్పత్రి సిబ్బందితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంకిత భావంతో విధులు నిర్వహిం చిన డాక్టర్ ధరణికుమార, క్లర్క్ రెడ్డి కృష్ణ, ఉత్తమ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆస్పత్రి కమిటీ సభ్యులు, సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో వైద్యులు నిస్తార అహ్మద్, కీర్తిరెడ్డి, సులోచన, భరత్ కుమార్, మహేశ్వర, రిటైర్డ్ ఎంఇఒ సెల్వరాజ్, పఠాన్ సాధుల్లాఖాన్, రాజేశ్వరి, ల్యాబ్ టెక్నిషియన్ ప్రసాద్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్రెడ్డి, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లోకేష్‌రెడ్డిలు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, జెండాను ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. **పెద్దమండ్యం :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలు, ప్రవేటు కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో డిటి రవి నాయిక్, ఎంపిడిఒ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్‌రావు, ఎంపిపి పూర్ణచంద్రిక, రమేష్, ఎంఆర్ సిలో ఎంఇఒలు మనోహర్, రామకృష్ణ, మోడల్ స్కూల్లో ప్రిన్సి పల్ రామంజులు నాయిక్ కలిచెర్ల జూనియర్ కాలేజీలో రవీంద్ర, పెద్దమండ్యంహైస్కూల్లో హెచ్ఎం సైద్‌అమీర్ , కలిచెర్ల హైస్కూ ల్లో హెచ్ఎం రామచంద్ర, వెలిగల్లు హైస్కూల్లో హెచ్ఎం గురురాజరావు, పశువైద్య శాలలో డాక్టర్ విక్రమ్ రెడ్డి,ఉస్మాన్, సాయిరాం స్కూల్లో రామచంద్ర, కెఎన్ఆర్ స్కూల్లో అమీన్ పిర్ పెద్దమండ్యం సచివాలయంలో సర్పంచ్‌బాషా, సచివాల యంలో సర్పంచ్ పద్మావతి తిరుపాల్, కలిచెర్లలో విశ్వనాథ్, బండమీదపల్లిలో బయ్యారెడ్డి, సిద్దవరంలో విజయ కుమారి, ట్రాన్స్, పోలీసుస్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు, సాయిరాం స్కూల్లో విద్యార్థులు జాతీయ నాయకులు వేష ధారణతో ఆకుట్టుకున్నారు.


పెద్దమండ్యం : దేశనాయకుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు


వీరబల్లి: అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిపి, నాయకులు


రైల్వేకోడూరు : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు


నిమ్మనపల్లె : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపిడిఒ, అధికారులు


వాల్మీకిపురం : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కలకడ : భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు


పీలేరు: సైనికుల వేషధారణలో చిన్నారులు


కలికిరి : దేశనాయకుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


నందలూరు : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపిపి

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు


తంబళ్లపలి : ఇన్‌ఛార్జి కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న మల్లయ్యకొండ ఆలయ ఇఒ రమణ


పుల్లంపేట : ఎస్‌పి కృష్ణారెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న హోంగార్డు మల్లికార్జున


బి.కొత్తకోట : తిరుపతి విద్యుత్‌శాఖ ఎస్ఇ కృష్ణారెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న ఎఇ గిరిధర్


రాజంపేట : ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డిచే ప్రశంసా పత్రం అందుకుంటున్న తహశీల్దార్ సుబ్రమణ్యం


పుల్లంపేట: ఆర్‌డిఒ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి వేమయ్య


రా కదిలిరా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గడికోట ద్వారకనాథరెడ్డి

వైసిపి పాలనకు చరమగీతం

- మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తన స్వగృహంలో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో ప్రజలను సంక్షేమం పేరుతో మభ్యాఎట్టి ఇసుక, మట్టి, మద్యం, సహజ వనరులను దోచుకుంటూ అక్ర మార్జనకు పాల్పడ్డారని ఆరోపించారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు పాల్గొనే రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి విఆర్ఒ స్థాయి నుంచి కలెక్టర్ వరకు అవినీతికి పాల్పడి కమీషన్ రూపంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో చేసింది ఏమీ లేకపోయినా వచ్చిన పనులకు ఇతర రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి కమిషన్ రూపంలో కోట్ల రూపాయలు అర్జించారన్నారు. రాయచోటిలో జరిగే మున్సిపాలిటీ పనుల్లో కూడా ఇతర వ్యక్తులకు పనులు ఇచ్చి కమిషన్ రూపంలో డబ్బులు తీసుకుంటున్నారని ఆయన ఆరోపిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ అంజనా రెడ్డివెంకట రామిరెడ్డి. రేఖం ఆంజనేయులు, వెంకటసుబ్బారెడ్డి. చాన్‌బాషా, ఆంజనే యులురెడ్డి, చిన్నప్ప, కదిరప్ప నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** టిడిపి జాతీయ ప్రధాన నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రా కదలిరా చంద్రబాబు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ మండల నాయ కులు, కార్యకర్తలను కోరారు. సంక్షేమ పాలన కోసం టిడిపి అధినేత చంద్రబాబు చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీలేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్వహించనున్న రా కదిలిరా కార్యక్రమానికి మండలంలోని టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆదర్శ పంచాయతీగా వివికంద్రిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలోని వివి.కండ్రిక గ్రామపంచాయతీ ఆదర్శ ఉత్తమ పంచాయతీ అవార్డును సాధించింది. ఈ అవార్డును పంచాయతీ సర్పంచ్ శ్రీరామ్ వినోదం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి నందుకు పంచాయతీరాజ్ శాఖ గుడ్ గవర్నెన్స్ కింద పంచాయతీకి ఈ అవార్డు లభించిందని అన్నారు. రాష్ట్రం నుంచి 13 పంచాయతీల సర్పంచ్‌లు ఈ అవార్డులు అందుకోగా అందులో తాను కూడా సంతోషంగా ఉందని అన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా హరినాథ్

ప్రజాశక్తి-నందలూరు

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా చలపాటి హరినాథ్ శుక్రవారం గుంటూరులో ప్రమాణ స్వీకారం చేశారు. హరినాథ్‌తో పాటు రైల్వేకోడూరు నుంచి రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామచంద్రయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కలపాటి శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎపి ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం, అభినందన సభగుంటూరులో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, అంబికా కృష్ణ, గుంటూరు ఎమ్మెల్యే మద్దాలగిరి, ప్రస్తుత అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కాంతారావు, సుబ్బరాయుడు, పున్నయ్య శెట్టి,కనకరాజు పాల్గొన్నారు.


రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వీరనాగిరెడ్డి

రోగులకు బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరబల్లి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వీరనాగిరెడ్డి యువత ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. గాలివీటి వీరనాగిరెడ్డి, నాయకులు కలిసి కేక్‌కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడు ఎమ్మెల్యే మేడా అని కొనియాడారు. కార్యక్రమంలో వైద్య అధికారి సయ్యద్ జియాఉల్లా, జడ్‌పిటిసి శివరాంగౌడ్, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, జిల్లా బిసి సెల్ ప్రెసిడెంట్ నాగభూషణం, వాలంటీర్లకు కన్వీనర్ నరేష్‌స్వామి, సీతారామరాజు, బిసి నాయకులు రవికుమార్, తిమ్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగూర్ రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'లో క్రికెట్ జట్టు ప్రతిభ

బి.కొత్తకోట : ఆడుదాంఆంధ్రా క్రీడా సంబరాలు భాగంగా ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన బి.కొత్తకోట క్రికెట్ జట్టుకు పలువురు అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందించారు. ఇదే స్ఫూర్తి నియోజవర్గం స్థాయిలో జరిగే పోటీల్లో విజయం సాధించి, జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాలని ఎంపిడిఒ శంకరయ్య, ఎంపిపి లక్ష్మీ నరసమ్మ, జడ్‌పిటిసి రామచంద్ర యాదవ్, ఎంపిటిసి రామసుబ్బారెడ్డి, మండల ప్రజా పరిషత్ అకౌంట్ ఆఫీసర్ థామస్‌రాజ్, జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌లు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.

ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నందలూరు

ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి పేర్కొన్నారు.జాతీయ సేవా పథకం క్రింద అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాం పును ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. స్పెషల్ క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలను, రాళ్లను తొలగించి శుభ్రపరిచారు.

ఉత్తమ సేవకు పురస్కారం

ప్రజాశక్తి-కలకడ

మండలంలో ఉత్తమ సేవలందించిన ఎస్ఐ తిప్పేస్వామికి ఉత్తమ పురస్కారం లభించింది. గతంలో కలకడ సర్కిల్లోని కలకడ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన హెడ్ కానిస్టేబుల్ హరి, హోంగార్డులు, డ్రైవర్ రమేష్‌లకు కలెక్టర్, ఎస్‌పిచే ప్రశంసా పత్రాలు అందుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. నాటుసారా, పేకాట, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నియమాలు, అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కు పాదం మోపి క్రమబద్ధీకరించడంతో ఉన్నతా ధికా రులు గుర్తించి తనకు ప్రశంసా పత్రం అందించడం సంతోషంగా ఉందన్నారు.


ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ తిప్పేస్వామి


రోడ్డు భద్రత ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విజయకుమారి

మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు

ప్రజాశక్తి-కంభంవారిపల్లె

వాహనాల ప్రమాదం జరిగిన తర్వాత జాగ్రత్త పడడం కాదని, అవి జరగక ముందే తగిన అప్రమత్తత చాలా అవసరమని పీలేరు మోటర్ వాహనాల తనిఖీ అధికారిణి టి.విజయకుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక భారతి డిగ్రీ కళాశాలలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ఏడవరోజు కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా పట్టణం వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపే సమయంలో తమపై ఆధారపడి ఓ కుటుంబం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. సెల్ ఫోన్లో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాన్ని నడపవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించాలని, తేలిక, భారీ వాహన దారులు సీట్ బెల్ట్ విధిగా పెట్టుకుని, భద్రంగా గమ్యం చేరాలని సూచించారు. హెల్మెట్ వాడకుంటే సెక్షన్ 177 ప్రకారం రూ.1000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రహదారి భద్రతలను గుర్తు చేసి వాహనదారుల జీవితాలకు భద్రత కల్పించడం కోసం ప్రతి సంవత్సరం 20 జనవరి మొదలు 19 ఫిబ్రవరి వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలను ఆచరించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా వారు రోడ్డు భద్రతా ప్రచార సామగ్రి, కరపత్రాలను ఆవిష్కరించారు. కారక్రమంలో భారతి డిగ్రీకళాశాల అధినేత పుల్లారెడ్డి, సిఐ మోహనరెడ్డి, యోగ థెరఫిస్ట్ డాక్టర్ పివిఎస్ లక్ష్మి, రొంపిచ్చెర్లల ఇన్స్‌పెక్టర్ కృష్ణయ్య సంస్థ లీగల్ అడ్వైజర్ డాక్టర్ రాయల సుధాకర్, శాస్త్రీయ నృత్య కళాకారిణి పాలగిరి హరితనగేష్ పాల్గొన్నారు.

హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-నందలూరు


పోటీలకు హాజరైన క్రీడాకారులు

స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ సంస్థ 25వ వార్షి కోత్సవం సందర్భంగా నందలూరు రైల్వే కేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం హోరాహోరిగా జరిగాయి. దాదాపు 22 జట్లు పోటీలలో పాల్గొన్నాయి. ఈ టోర్న మెంట్‌కు రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు, డాక్టర్ హీరేంద్ర సింగ్, న్యాయవాదులు శివదర్శిని, మోహన్, దుస్తుల వ్యాపారి నాగేశ్వరరావు ఆర్థికంగా సహకరించారు. ఈ పోటీలలో కడప సిసిఎస్ ఎస్ఐ శ్రీధర్ , పైలట్ పిఇకె మూర్తి, ఒఎస్ రవి శంకర్, అఖిల్, షబ్బీర్, దినేష్, సుజిత్ , ధర్మ తేజ, ఫారుక్, అభినవ్, తేజ, సాయి స్కోరర్లు ,న్యాయ నిర్ణీతలగా, వ్యాఖ్యాతలుగా, వ్యవహరించారు.


నిమ్మనపల్లె : ఇన్‌ఛార్జి కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ రమేష్‌బాబు